بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد



# హిజ్రీ ఆరవ సం॥పు పలు యుద్ధాల నేపథ్యములో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర, క్షీణిస్తున్న పరిస్థితులు, ప్రకృతి వైపరిత్యాల దృష్ట్యా దుఆలకు పిలుపు

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 20.12. 2024 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔
بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ۔ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ الرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔ إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔ صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు. యుద్ధాల సంఘటనల ఆధారంగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర ప్రస్తావించబడుతుంది. ఇదే క్రమంలో ఒక సరియ్య ఉకాశ బిన్ మిహ్సన్ రజియల్లాహు తఆలా ప్రస్తావన కూడ లభిస్తుంది. ఈ సరియ్య గమర్ మర్జూక్ ప్రాంతంలో హిజ్రి ఆరవ సం॥ రబీవుల్ అవ్వల్ నెలలో జరిగింది. సీరత్ ఖాతమున్నబియ్యీన్ అనే పుస్తకములో ఇట్లు వ్రాయబడింది. వలస దారుడైన ఒక అనుచరుడు ఉకాశ బిన్ మిహ్సన్‌ను నలభై మంది ముస్లిములకు నాయకుడిగా నియమించి బనూ అసద్ తెగను ఎదురించుటకు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పంపించిరి. కాని ముస్లిముల రాక విషయము తెలుసుకొని వారందరు చుట్టు ప్రక్కల ప్రాంతాలకు పారిపోయిరి.

ఇదే విధంగా మరొక యుద్ధము కొరకు పది మందిని హజ్రత్ ముహమ్మద్ బిన్ మస్లమా (రజి) నాయకత్వంలో హిజ్రి ఆరవ సం॥ రబీవుస్సాని నెలలో బనూ సాలబ మరియు ఇతర తెగల వైపు పంపిరి. ఈ బృందం అక్కడికి చేరుకున్నప్పుడు వ్యతిరేకుల వంద మంది వీరిని చుట్టుముట్టి బర్ఛీలు, బాణాలతో దాడి చేసి వీరందరిని హతమార్చిరి. హజ్రత్ ముహమ్మద్ బిన్ మస్లమా (రజి) తీవ్రంగా గాయబడి స్పృహ తప్పి పడిపోగా వ్యతిరేకులు వీరి బట్టలు తీసుకొని అక్కడే వీరిని వదిలి పెట్టి పోయిరి. ఒక ముస్లిం వ్యక్తి ఈ అమరుల వద్ద నుండి వెలుతుండగా అతడు **ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్** చదివెను. హజ్రత్ ముహమ్మద్ బిన్ మస్లమా (రజి) ఈ చప్పుడు విని కదిలిరి. తద్వారా అతడు వీరికి అన్నం తినిపించి, వీరిని తన వాహనంపై కూర్చోబెట్టుకొని మదీనాకు చేర్చెను.

హజ్రత్ ముహమ్మద్ బిన్ మస్లమా (రజి) సహచరుల అమరత్వానికి బాధ్యులైన వ్యతిరేకులతో ప్రతీకారం తీర్చుకొనుటకు జరిగిన ఒక సరియ్యా ప్రస్తావన కూడ లభిస్తుంది. ఇది సరియ్యా హజ్రత్ అబూఉబైదహ్ బిన్ అల్‌జర్రాహ్ అనబడుతుంది. దీని వివరాలను హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు (రజి) ఇట్లు వ్రాశారు. హజ్రత్ ముహమ్మద్ బిన్ మస్లమా (రజి) సహచరులు అమరలైన విషయం తెలియగానే బనూ సాలబ తెగస్తులు మదీనా చుట్టు గ్రామాలపై దాడి చేయుటకు సంకల్పిస్తున్న వార్త కూడ అందినది. కావున మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూఉబైదహ్ బిన్ అల్‌జర్రాహ్ (రజి) నాయకత్వంలో చురుకైన నలభై మందిని పంపించిరి. రాత్రికి రాత్రి ప్రయాణం చేస్తూ వారి వద్దకు చేరుకోవాలని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. కనుక ఈ ఆదేశాన్ని పాటిస్తు వీరు వేకువజామున వ్యతిరేకులను చుట్టుముట్టిరి. కొంచెం పోరాడిన తార్వత వ్యతిరేకులు పారిపోయిరి. శత్రువుల వస్తువులను వశపరచుకొని హజ్రత్ అబూ ఉబైదహ్ (రజి) మదీనాకు తిరిగి చేరుకొనిరి.

ఈ యుద్ధంలో ఇద్దరు అనుచరుల ప్రస్తావన లభిస్తుంది. అనగా ముహమ్మద్ బిన్ మస్లమ (రజి) మరియు అబూ ఉబైదహ్ బిన్ అల్‌జర్రాహ్ (రజి) వీరిద్దరు గొప్ప అనుచరులలో పరిగణింప బడుతారు. ముహమ్మద్ బిన్ మస్లమ (రజి) తమ స్వంత లక్షణాలు, ప్రతిభతో పాటు కాబ్ బిన్ అష్రఫ్ హత్య విషయంలో ప్రధాన నాయకుడిగా ఉండిరి. ముహమ్మద్ బిన్ మస్లమ (రజి) ఔస్ తెగకు చెందినవారు. హజ్రత్ ఉమర్ (రజి) ఖిలాఫత్‌లో వారి ప్రత్యేక కార్యదర్శిగా వ్యవహరించేవారు. తమ అధికారులపై ఫిర్యాదులు వచ్చినప్పుడు తనిఖీకి తరచుగా హజ్రత్ ఉమర్ (రజి) వీరినే పంపించేవారు. హజ్రత్ ఉస్మాన్ (రజి) మృతి చెందిన తర్వాత ముస్లింలలో అంతర్గత కుట్రలు అధికమైనప్పుడు ముహమ్మద్ బిన్ మస్లమ (రజి) తమ ఖడ్గంను ఒక రాయిపై కొట్టి విరగ్గొట్టిరి. అనంతరం తమ చేతిలో ఒక కర్ర పట్టుకొనిరి. ఎవరో ఒకరు ఇందుకు కారణం అడగ్గా వారిట్లు సమాధానం ఇచ్చిరి. నేను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇట్లు విన్నాను. ముస్లింలలో అంతర్గత రక్తపాతం మొదలైనప్పుడు మీరు ఖడ్గంను విరగ్గొట్టి ఒక గదిలో దాని ఫర్ష్ పడిఉన్నట్లు మీరు కూడ మౌనంగా కూర్చోండి. హుజూరె అన్వర్ ఇట్లు వివరించిరి. ఈ ఆదేశం ముహమ్మద్ బిన్ మస్లమ (రజి) కొరకు లేదా ఈ కుట్ర కొరకు ప్రత్యేకం కావచ్చును. ఎందుకనగా కొన్ని సార్లు అంతర్గత కుట్రలను ఎదురించుట కూడ చాలా గొప్ప ధార్మిక సేవ అవుతుంది.

రెండవ అనుచరులు హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ అల్ జర్రాహ్ (రజి) వీరు కూడ అత్యుత్తమ అనుచరులలో ఒకరు. వీరు ఖురైషీలు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వీరిని సమాజానికి అమీన్ (న్యాసకుడు) అని తెలిపి ఈ బిరుదు ప్రసాదించారు. తద్వారా వీరి గొప్ప స్థాయి తెలుస్తుంది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తర్వాత హజ్రత్ అబూబకర్ (రజి) ఖిలాఫత్‌కు అర్హులని భావించిన ఇద్దరిలో వీరు కూడ ఒకరు. హజ్రత్ ఉమర్ (రజి) ఖిలాఫత్ కాలంలో తాఊన్ వ్యాధితో హజ్రత్ అబూ ఉబైదహ్ (రజి) మృతి చెందిరి.

మరో సరియ్యా జైద్ బిన్ హారిస ప్రస్తావన లభిస్తుంది. ఆరవ హిజ్రి సం॥లో రబీఉల్ అవ్వల్ నెలలో బనూ సులైమ్ వైపునకు ఒక బృందం పంపించబడెను.

ఇదే విధంగా మరో సరియ్యా జైద్ బిన్ హారిస ప్రస్తావన కూడ లభిస్తుంది. 170 మంది అనుచరులతో జైద్ బిన్ హారిస (రజి) నాయకత్వంలో ఆరవ హిజ్రి సం॥లో జమాదిఉల్ ఊలా నెలలో ఐస్ ప్రాంతంనకు పంపబడెను.

ఈ సంఘటనలలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అల్లుడు అబుల్ ఆస్ బిన్ రబీ బంధిచబడుట మరియు వారు ఇస్లాం స్వీకరించిన ప్రస్తావన కూడ లభిస్తుంది. వీరు తమ వ్యాపార సామాగ్రి ముస్లింల వశమైన తర్వాత మదీనాకు వచ్చారు. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కుమార్తె హజ్రత్ జైనబ్ (రజి)తో ఆశ్రయం కోరారు. హజ్రత్ జైనబ్ (రజి) వీరికి ఆశ్రయం ఇచ్చిరి. ఈ విషయం మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియగా ప్రజలతో ఇట్లనిరి. ఈ విషయం నాకు కూడ ఇప్పుడే తెలిసింది. ఇంతకు ముందు ఈ విషయం నాకు తెలియదు. హజ్రత్ జైనబ్ మనవి చేసినందున అబుల్ ఆస్‌కు వారి వ్యాపార సామాగ్రి తిరిగి ఇచ్చివేయాలని సిఫారసు చేసిరి. తద్వారా అబుల్ ఆస్‌తో పాటు ఇతర వ్యక్తుల సామాగ్రి కూడ తిరిగి ఇచ్చివేయబడెను. అనంతరం అబుల్ ఆస్ మక్కాకు చేరుకొని ప్రజల సామాగ్రి వారి వారికి అప్పగించి మక్కా ప్రజల సమక్షంలోనే తాను ఇస్లాంను స్వీకరించిన విషయం ప్రకటించి మరల మదీనాకు చేరుకొనిరి. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం క్రొత్తగా నికాహ్ చేయకుండానే జైనబ్ (రజి)ను వారి వద్దకు పంపిరి. హజ్రత్ అబుల్ ఆస్ (రజి) వ్యాపారం మక్కాలోనే ఉన్నందున వారు ఎక్కువ కాలం మదీనాలో ఉండలేక మరల వారు మక్కాకు తిరిగి వచ్చిరి. హిజ్రి 12వ సం॥లో అబుల్ ఆస్ మృతి చెందిరి.

బనూ లిహ్యాన్ యుద్ధం హి॥జి ఆరవ సం॥ జమాదిఉల్ ఊలాలో జరిగింది.

మరో సరియ్య జైద్ బిన్ హారిస హి॥జి ఆరవ సం॥ జమాదిఉల్ ఆఖర్‌లో సంభవించినది.

ఈ ప్రస్తావన ఇంకా కొనసాగునని తెలిపిన తర్వాత హుజూరె అన్వర్ ఇట్లనిరి. ప్రపంచ ప్రస్తుత పరిస్థితులు అందరికి తెలిసినవే. సిరియాలో తలెత్తిన పరిస్థితులు ఇంకా స్పష్టం కాలేదు. ఒక క్రూర రాచరిక ప్రభుత్వం అంతమైనదని అంటున్నారు. కాని వచ్చే ప్రభుత్వం న్యాయంగా వ్యవహరించాలని దుఆ చేయండి. ఆ ప్రాంతంలోని అహ్మదీయులను అల్లాహ్ తఆలా రక్షించుగాక! దౌర్జన్యం ముగిసినందున పౌరులు బాహ్యంగా ఆనందం వ్యక్తపరుస్తున్నారు. కాని ముమ్మందు ఏమి జరుగునో ఎవరికి తెలియదు. ఇజ్రాయిల్ కూడ ఆయా ప్రాంతాలలో అనవసరంగా దాడులు చేస్తున్నది. ఇస్లాం ప్రపంచానికి వ్యతిరేకంగా వీరి సంకల్పం ప్రమాదకరంగా ఉంది. ఈ పరిస్థితుల దృష్ట్యా పాకిస్తాన్, ఈరాన్‌తో పాటు ఇతర దేశాల కొరకు కూడ దుఆ చేయండి. అల్లాహ్ తఆలా ముస్లింలకు కూడ సద్బుద్ధి ప్రసాదించుగాక! అల్లాహ్ తఆలా అహ్మదీయులందరిని రక్షించుగాక! అహ్మదీయులు ముస్లింల నుండి ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నారు. ఇస్లాం వ్యతిరేకుల నుండి కూడ అహ్మదీయులు సురక్షితంగా లేరు. ప్రస్తుతం ప్రపంచంలో తూఫాన్లు కూడ చాలా అధికంగా వస్తున్నాయి. ఈ ప్రకృతి వైపరీత్యాల నుండి కూడ అల్లాహ్ తఆలా ప్రపంచాన్ని రక్షించాలని దుఆ చేయండి.

ఖుత్బా చివరలో హుజూరె అన్వర్ ఇద్దరు మృతుల సద్గుణాలను వివరించి వారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని ప్రకటించిరి. ఒకరు గౌ॥ మీర్ హసన్ మిరాండీ గారు అమరులు. వీరి తండ్రి పేరు దర్ ముహమ్మద్ గారు. నుస్రతాబాద్, మీర్‌పూర్ ఖాస్‌లో 13 డిసంబర్ తేదీన వీరు షహీద్ చేయబడిరి. మరొకరు గౌ॥ మౌలానా అబ్దుస్సత్తార్ రఊఫ్ గారు ముబల్లిఘె సిల్సిల మలేషియా. మృతులను అల్లాహ్ తఆలా క్షమించాలని, స్థాయి అంతస్తుల పెరుగుదలకు హుజూరె అన్వర్ దుఆ చేసిరి.

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ ـ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ اَعْمَالِنَا ـ مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ ـ وَنَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ ـ عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِي الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ ـ يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ ـ اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ ـ